నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

KARIMNAGAR

పేజీలు : 16
PAGES


## కారు మనదే.. సర్కారూ మనదే



కొత్తపల్లి: రోడ్ షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

.. 16లో

- వారం రోజులు పనిచేయండి.. ఐదేళ్లు సేవ చేస్తా • కొత్తపల్లిలో పాత ఇంటిపన్నులను పునరుద్ధరిస్తా • 32 కేసులున్న రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది • ఆ పార్టీని నమ్మితే కరెంట్ కోతలు తప్పవు
- సంజయ్ గెలిచిన తర్వాత ఒక్కసారైనా కనిపించిండా..?
- ఏ వ్యాపారం చేసి రూ.వందల కోట్లు సంపాదించిండు
- ఢిల్లీకి గులాములు కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం
- కొత్తపల్లి, నగరంలోని 39, 57, 58 డివిజన్లలో విస్తృత ప్రచారం

## మీటర్లు పెట్టే కాంగ్రెస్



# మాకెందుకు ?

..మధ్యపేజీలో

• ఒకలు మీటర్లు పెట్టుమంటరు • వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
• ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు • ఇన్ని రోజులు సీఎం కేసీఆర్ చెప్తే ఏమో అనుకున్నం • ఇప్పుడే మాకు అర్థమైతంది
• కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం • కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం
• స్పష్టం చేసిన జిల్లా రైతులు

'కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు. మోటర్లకు మీటర్లు పెట్టి 24గంటల ఉచిత కరెంట్ లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నయి. కాంగెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా మీటర్లు పెడుతున్నారని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలతో నిజమేదో.. అబద్ధమేదో తేలిపోయింది. సీఎం కేసీఆర్ ముందు నుంచి చెబితే ఏదో అనుకున్నం. ఇప్పుడు అర్థమైతున్నది. ఆ పార్టీ అసలు రంగు బయటపడింది. ఇంకా నమ్మి మోసపోం. పొరపాటున కూడా ఓటు వేయం' అని జిల్లా రైతులు తేల్చి చెప్పారు. మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, మాయమాటలతో ఆగం చేస్తున్నదని, నమ్మి ఓటేస్తే మన రాష్ట్రంలో కూడా మీటర్లు పెడుతుందని మండిపడ్డారు. అన్నదాతను ముంచే ఆ పార్టీలు మనకెందుకని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలుస్తూ.. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌కే ఓటేస్తమని ముక్తకంఠంతో చెబుతున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



### ఆ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు

మా బాపు ఇచ్చిన ఐదెకరాలు ఇచ్చిండు. నా చిన్నప్పటి సంది ఎవుసం చేస్తన్న. అప్పట్ల కరెంట్ కోసం అరిగోస పడ్డం. లో వోల్టేజీ, కోతలతో ఆగమైనం. నీళ్లు లేక తిప్పలు వడ్డం. మా బాధలు చెప్తే ఒడిశేటివి కాదు. మళ్లీ ఆ బాధలు పడాలని ఏ రైతు కూడా కోరుకోడు. కోరి కరెంటు కోతలు తెచ్చుకోడు. కేసీఆర్ వచ్చినంక కరెంటు బాధలు తప్పినయ్. నేను ఇప్పుడు ఆడుతూ, పాడుతూ రెండు పసలు సాగు చేస్తున్న. నాడు అరిగోస పెట్టిన కాంగ్రెస్ మళ్లీ ఇప్పుడు మాయమాటలు చెబుతున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు కానీ, రైతులను ఆగం చేస్తున్నది. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. బీజేపీ, కాంగ్రెస్ రైతులపై కుట్రలు చేస్తున్నయని ముందు నుంచి సీఎం కేసీఆర్ చెబుతనే ఉన్నడు. మాకిప్పుడే అర్థమైంది. కాంగ్రెస్, బీజేపీని ఇంక నమ్ముతమా..? తప్పిదారి ఓటేత్తే కచ్చితంగా మోటర్లకు మీటర్లు పెట్టి ఉచిత కరెంట్ లేకుండా చేస్తరు. అట్లయితే ఇక ఎవుసం పోయినట్టే. మా రైతుల జీవితాలు ఆగమైనట్టే. అందుకే రైతులందరూ అప్రమత్తంగా ఉండాలె. కరెంట్, నీళ్లిచ్చి సాగును బంగారం చేసిన కేసీఆర్‌కు అండగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు.

- మాడ రాజిరెడ్డి, రైతు,
కొత్తగట్టు(శంకరపట్నం)

## ఊపిరి ఉన్నంత కాలం ప్రజల వెంటే..



- గోపాల్ రావుపేటను మండలం చేస్తా
- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

.. 16లో

చొప్పదండి: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌కు బొట్టు పెడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూడూరి మణెమ్మ

## కరీంనగర్‌లో చెల్లని పొన్నం.. హుస్నాబాద్‌లో చెల్లుతడా?

..2లో

- వొడితల సతీశ్‌కుమార్ వల్లే హుస్నాబాద్ అభివృద్ధి
- నియోజకవర్గానికి రూ.9వేల కోట్లు
- అందులో అభివృద్ధికే 5,640 కోట్లు
- సంక్షేమానికి 3,427 కోట్లు
- సతీశ్ మళ్లీ గెలిస్తే అభివృద్ధి జాతరే
- ముల్కనూర్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- కిక్కిరిసిన ముల్కనూర్ చౌరస్తా
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం



భీమదేవరపల్లి: ముల్కనూర్‌లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల

# ధరణి పోతే ఎన్కటి గోసే

..మధ్యపేజీలో

దళారీ దందా వస్తది.. భూములకు రక్షణ ఉండది
రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షక లోకం
కాంగ్రెస్‌ను నమ్మి పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

'కాంగ్రెస్‌ను నమ్మితే ధరణి రద్దయితది. ధరణిపోతే ఎన్కటిలెక్క గోస పడుతం. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు వస్తయి. మళ్ల పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. పైసా లేకుండా పనికాదు. ఎవరు లంచమిస్తే వారి పేరు మీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే రికార్డులు మారుతయ్. కౌలుదారు భూ యజమానికి కొట్లాటలు మొదలైతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేదు లేదు గానీ, పూటకోమాట చెబుతూ పరేషాన్ చేస్తున్నదని మండిపడుతున్నారు. ధరణిని రద్దు చేస్తామన్న ఆ పార్టీని బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. భూములకు రక్షణ కల్పించి, ఇబ్బందులు లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



### దోపిడీ కోసమేనా..?

కాంగ్రెస్ ధరణిని రద్దు చేస్తే కష్టాలు తప్పవు. కౌలుచట్టంతో రైతులు, కౌలుదారులకు అనవసర వివాదాలు తలెత్తుతయ్. లేనిపోని గొడవలు మొదలైతయి. భూ యజమాని ఇబ్బంది పడాల్సి వస్తుంది. పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తుంది. ఇవన్నీ ఉండద్దనే ముందు చూపుతో రైతుబిడ్డ అయిన కేసీఆర్ ధరణి తెచ్చిండు. ఇప్పుడు ఎలాంటి సమస్యల్లేవు. భూములకు రక్షణ పెరిగింది. నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు అయితున్నయి. మళ్లీ ధరణిని కాంగ్రెసోళ్లు రద్దు చేస్తరట? బంగాళాఖాతంల కలుపుతరట? ఎందుకు? దోపిడీ కోసమేకదా.. రైతులను ఆగం చేసేటందుకే కదా.. ఇది రైతులందరూ ఆలోచించాలె. నాడు అరిగోస పెట్టి, ఇప్పుడు మళ్లీ వస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె. భూములకు రక్షణ కల్పించిన బీఆర్ఎస్‌నే గెలిపించుకోవాలె.

- పోరెడ్డి రంగారెడ్డి, రైతు పెద్దపాపయ్యపల్లి
(హుజూరాబాద్ టౌన్)